క్లుప్తంగా

భూముల రీసర్వే ప్రారంభం

తెర్లాం: మండలంలోని గోపాలవలస గ్రామంలో భూముల రీసర్వే గురువారం ప్రారంభమైంది. తహసీల్దార్ బి.రత్నకుమార్ ఆధ్వర్యంలో సచివాలయ సర్వేయర్లు గ్రామానికి వెళ్లి, రైతుల భూములను సర్వే చేశారు. ఎన్నో ఏళ్ల తర్వాత గ్రామంలో భూముల రీసర్వే జరుగుతుండడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సేవాభావం అలవర్చుకోవాలి



భగవద్గీత సారాంశం వివరిస్తున్న ఆధ్యాత్మిక వక్త రమణ

రేగిడి: ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని పాలకొండకు చెందిన ఆధ్యాత్మిక వక్త ఎన్వీ రమణ అన్నారు. గురువారం మండలంలోని దేవుదళ గీతాశ్రమంలో గీతా జయంతి సందర్భంగా ఆధ్యాత్మిక ప్రసంగం ఇచ్చిన ఆయన సాక్షాత్తు శ్రీకృష్ణుడు అర్జునుడికి ఉపదేశించినదే భగవద్గీత అని, ఇది లోక కల్యాణానికి దారితీస్తుందన్నారు. ఏకాదశి రోజున శ్రీకృష్ణుడు గీతా సారాంశం బోధించిన కారణంగా మార్గశిర శుద్ధ ఏకాదశిని గీతా జయంతి అని కూడా అంటారన్నారు. ఇటువంటి పర్వదినాల్లో ఆలయాల సందర్శన, మానవసేవ చేయడం మంచిదన్నారు. కార్యక్రమంలో గీతాశ్రమ పీఠాధిపతి గొర్లె దామోదరరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

బొబ్బిలి: గీతా(భగవద్గీత) జయంతి సందర్భంగా మండల కేంద్రంలో క్యాలెండర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

వంగర: మండల కేంద్రంలో పలువురికి ఆరోగ్యశ్రీ కొత్త కార్డులు గురువారం పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు కలిసి ఇంటింటికీ వెళ్లి, లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. అనంతరం ఈ కార్డుల ద్వారా రూ.25 లక్షల విలువైన వైద్యసేవలు పొందవచ్చని అవగాహన కల్పించారు.

అక్రమంగా ఇసుక తవ్వకాలు



ఇసుక తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్ఐ కల్యాణ చక్రవర్తి

బొబ్బిలి: మండలంలోని పెంట గ్రామ సమీపంలోని రైల్వేబ్రిడ్జి వద్ద అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు గ్రామస్తులు రెవెన్యూ సిబ్బందికి గురువారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆర్ఐ కల్యాణ చక్రవర్తి హుటాహుటిన అక్కడికి చేరుకోవడంతో ఇసుక తవ్వకాలు చేస్తున్న వారు అక్కడి నుంచి పరారయ్యారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపట్టినా, తరలించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

నియామకపత్రాలు అందజేత



వలంటీర్లకు నియామకపత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణారావు

బొబ్బిలి: మండల కేంద్రంలో కొత్తగా ఎంపికైన పలువురు వలంటీర్లకు మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు చేతులమీదుగా గురువారం నియామక పత్రాలు అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు సంబంధించి, వలంటీర్ల పోస్టుల కోసం ఇటీవల ఇంటర్వ్యూ నిర్వహించి, ఎంపిక చేశామని మున్సిపల్ చైర్మన్ తెలిపారు.

యథావిధిగా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ

రాజాం: మండలంలోని అన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ యథావిధిగా జరుగుతోంది. అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె చేపడుతున్న కారణంగా కేంద్రాల పరిధిలోని లబ్ధిదారులకు నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గ్రామసచివాలయ సిబ్బంది ప్రతిరోజూ కేంద్రాలు తెరిచి, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తున్నారు. అలాగే చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యనందిస్తున్నారు.



బొబ్బిలి: సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా బొబ్బిలి సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న శంబంగి శ్రీకాంత్, వైద్యుడు రామ్‌నరేష్



రాజాం సిటీ: రక్తదానం చేస్తున్న జగనన్న అభిమాని వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు



రాజాం సిటీ: బొద్దాంలో కేక్ కట్ చేస్తున్న వైస్ ఎంపీపీ వర్షిణి, తదితరులు



రేగిడి: కందిశలో కేక్ కట్ చేస్తున్న సీఎం జగన్ అభిమానులు



రాజాం: సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా రాజాం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జోగులు



సంతకవిటి: ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జెడ్పీ వైస్ చైర్మన్ జగన్మోహనరావు



వంగర: రుషింగిలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ సురేష్‌ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ సుదర్శనరావు తదితరులు



బాడంగి: కోడూరులో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు

జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

వైఎస్సార్ సీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానుల నడుమ ఎంతో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, హ్యాపీ బర్త్ డే సీఎం సార్.. హ్యాపీ బర్త్ డే జగనన్న.. అని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నో ఒడిదుడుకుల మధ్య రాజకీయంగా ఆయన ఎదిగిన తీరును నేతలు ప్రశంసించారు. ఈ నాలుగున్నరేళ్ల పాలనలో తనదైన మార్క్‌తో దేశంలోనే గొప్ప ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని, జనమంతా వన్స్ మోర్ సీఎం సార్ అని అంటున్నారన్నారు. కార్యక్రమంలో భాగంగా పలుచోట్ల రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు, మిఠాయిలు పంచిపెట్టగా, మరికొన్ని చోట్ల రక్తదానం చేసి, జననేత జగనన్నపై తమకున్న అభిమానం చాటుకున్నారు.

–సాక్షి నెట్‌వర్క్.



తెర్లాం: మండల కేంద్రంలో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకల్లో ఎంపీపీ ఉమాలక్ష్మి తదితరులు



రాజాం: పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, సీఎం జగన్‌కు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్న ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ విక్రాంత్



రామభద్రపురం: మండల కేంద్రంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు తదితరులు



మెంటాడ: మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకుంటున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

రైస్‌మిల్లుల యజమానులపై ఫిర్యాదు

మెంటాడ: మండలంలోని చల్లపేట, ఇప్పలవలస, గదబవలస, కొంపంగి గ్రామాల్లోని రైస్‌మిల్లుల యజమానుల తీరుపై స్థానిక నాయకులు బొబ్బిలి ఆర్డీవో సాయిశ్రీకి ఫిర్యాదు చేశారు. గురువారం మండల కేంద్రానికి వచ్చిన ఆమెను ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ సారిక ఈశ్వరరావు, వ్యవసాయ కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డి అప్పలనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు రాయిపిల్లి రామారావు, మండల నాయకుడు లెంక రత్నాకర్ కలిసి, మాట్లాడారు. మండలంలోని ఐదు మిల్లుల యజమానుల్లో ఒక్కరు కూడా బ్యాంకు గ్యారంటీ ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. సరిగా తూకం వేయడం లేదని, 17 శాతంలోపు తేమ ఉన్న ధాన్యం కూడా తీసుకోవడం లేదన్నారు. అలాగే రైతుల పట్ల మిల్లు యజమానుల తీరు కూడా బాగాలేదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మిల్లు యజమానులు వ్యవహరిస్తున్నారని, దీంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. తక్షణమే ఆయా మిల్లులకు ధాన్యం రవాణా ఆపాలని కోరారు. ఇదిలా ఉండగా, నాయకుల ఫిర్యాదు మేరకు గదబవలస, కొంపంగి గ్రామాల్లోని రైస్‌మిల్లును ఆర్డీవో తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకుంటున్నారా లేదా అని మిల్లు యజమానులను ప్రశ్నించారు. అనంతరం మిల్లులో ఉన్న ధాన్యం నిల్వలను పరిశీలించి, బ్యాంకు గ్యారంటీలు చెల్లించకపోతే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆమె వెంట ట్రైనీ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, తహసీల్దార్ రామకృష్ణ తదితరులు, ఉన్నారు.



ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

మెగా వైద్యశిబిరం

తెర్లాం: మండలంలోని లోచర్ల గ్రామంలో శ్రీకాకుళం జిల్లాలోని రాగోలులో ఉన్న జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం గురువారం నిర్వహించారు. శిబిరానికి హాజరైన 350 మందికి ఆస్పత్రి వైద్యులు తనిఖీలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో జెమ్స్ ఆస్పత్రి వైద్యులు ఎం.వెంకటేశ్, ఆర్.సూర్యకుమారి, ఎం.లిఖిత తదితరులు పాల్గొన్నారు.

నేడు గణిత దశావధానం

రేగిడి: జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా మండలంలో ఏవీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దశావధానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు, గణిత ఉపాధ్యాయులు హుస్సేన్, సిమ్మన్న, కాశీనాయుడు గురువారం తెలిపారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన గణిత అవధాని మద్దు తిరుపతిరావుతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

పంప్‌హౌస్ పంపింగ్ సామర్థ్యం పెంపు

రాజాం: పట్టణ వాసులకు తాగునీరు అందిస్తున్న రేగిడి మండలంలోని సంకిలి గ్రామ నాగావళి నదీ తీరాన ఉన్న పంప్‌హౌస్‌ను ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ పి.వెంకట్ గురువారం పరిశీలించారు. పంపింగ్ సామర్థ్యం తగ్గిందని గుర్తించిన ఆయన విశాఖపట్నానికి చెందిన కిర్లాస్కర్ కంపెనీ టెక్నికల్ మెకానిక్‌లతో మరమ్మతులు చేయించి, పంప్ హౌస్ మోటార్ల పంపింగ్ సామర్థ్యం పెంచారు. అంతకుముందు రాజాం పట్టణంలోని రక్షిత మంచినీటి పథకాలను పరిశీలించి, తాగునీటి పంపింగ్ సామర్థ్యాన్ని మెకానిక్‌లను అడిగి తెలుసుకున్నారు. మోటార్ల ద్వారా పట్టణానికి 4.17 ఎంఎల్‌టీ నీటిని పంప్ చేయాల్సి ఉండగా, పంపింగ్ సామర్థ్యం తగ్గిందని, దీంతో పంపింగ్ సామర్థ్యం పెంచామన్నారు.



సంకిలి వద్ద ఉన్న తాగునీటి పంపుహౌస్‌ను పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ వెంకట్

సంక్రాంతిలోగా రోడ్డు పనులు పూర్తి చేయండి

- ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్

రేగిడి: సంక్రాంతి పండగలోపు రాజాం–పాలకొండ రహదారి విస్తరణ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. మండలంలోని ఉంగరాడమెట్ట వద్ద జరుగుతున్న బీటీ రోడ్డు పనులను గురువారం పరిశీలించిన వారు మాట్లాడుతూ రోడ్డు బాగాలేని కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. అదేవిధంగా రహదారి నిర్మాణ పనులు కూడా త్వరితగతిన పూర్తయ్యేలా చూస్తామన్నారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆర్ అండ్ బీ జేఈ నాగభూషణకు సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు టంకాల అచ్చెన్నాయుడు, వావిలపల్లి జగన్మోహనరావు, రాష్ట్ర పోలేటి వెలమ డైరెక్టర్ కింజరాపు సురేష్‌కుమార్, పార్టీ రాజాం అధ్యక్షుడు లావేటి రాజగోపాలనాయుడు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉంగరాడమెట్ట వద్ద రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ విక్రాంత్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బొబ్బిలి: డివిజన్ పరిధిలోని 132 కేవీ సబ్‌స్టేషన్ నిర్వహణ పనుల కారణంగా మండలంలోని పలు ప్రాంతాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు ఈఈ ఆవాల అనంతరావు ఓ ప్రకటనలో గురువారం వెల్లడించారు. కలువరాయి, బలిజిపేట ఫీడర్స్ పరిధిలోని పినపెంకి, పెంట, జగన్నాధపురం, వంతరాం, బలిజిపేట, పిరిడి, కలువరాయి సబ్‌స్టేషన్‌ల పరిధిలోని ప్రాంతాలతో పాటు బొబ్బిలి మున్సిపాలిటీలోని ఇందిరమ్మ, ఐటీఐ, మిలటరీ కాలనీలతో పాటు రాజమహల్ ఏరియా, మల్లంపేటలోని కొన్ని ప్రాంతాల్లో ఈ అంతరాయం ఉంటుందన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నెలకొనే ఈ అంతరాయాన్ని వినియోగదారులు గమనించి, సహకరించాలని కోరారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లోని విద్యార్థులకు ప్రభుత్వం గురువారం ట్యాబ్‌ల పంపిణీ చేసింది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధుల చేతులమీదుగా ట్యాబ్‌లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల బంగారు భవిష్యత్ లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వీటిని అందజేస్తున్నారని, బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లు సద్వినియోగం చేసుకుని, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

–సాక్షి నెట్‌వర్క్.



రేగిడి: ఏవీ పురం పాఠశాలలో అందుకున్న ట్యాబ్‌లు చూపిస్తున్న విద్యార్థులు



రామభద్రపురం: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి



రాజాం: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ విక్రాంత్



సంతకవిటి: మందరాడలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్మోహనరావు



బొబ్బిలి: ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే శంబంగి



బాడంగి: కోడూరులో ట్యాబ్‌లతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

జిల్లా స్థాయి పోటీలకు బాడంగి విద్యార్థులు

బాడంగి: జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు మండలానికి చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. గురువారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో పాల్తేరు జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ఎ.అశోక్, బి.వరుణ్‌కుమార్, పి.గీతాంజలి, బాడంగి జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి జె.గణేష్, బి.గీత, కృష్ణలోహిత విశేష ప్రతిభ కనబరిచి, జిల్లా పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరంతా జనవరి 17వ తేదీన జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. 2023 సైన్స్ సంబరాల్లో భాగంగా 8, 9, 10వ తరగతుల విద్యార్థుల్లో సైన్స్ పరిజ్ఞానం పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తుండడం గమనార్హం. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కె.ఈశ్వరరావు, డి.రమేష్, ప్రసాద్, రామారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తెర్లాం: సర్టిఫికెట్లతో విద్యార్థులు

మండల స్థాయికి 30 మంది..

తెర్లాం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మండల స్థాయి పోటీలకు 30 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఎంఈవో త్రినాథరావు తెలిపారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం జరిగిన చెకుముకి ట్యాలెంట్ టెస్ట్‌కు మండలంలోని 10 జెడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారన్నారు. విజేతలైన విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో–2 పాపారావు తదితరులు పాల్గొన్నారు.

రేగిడి: మండలంలోని సంకిలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చెకుముకి టాలెంట్ టెస్ట్ గురువారం నిర్వహించారు. ఈ పోటీల్లో దేవుదళ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం, రేగిడి, లక్ష్మీపురం జెడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ప్రథమ స్థానంలో నిలిచి విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

ముగిసిన 'గడప గడపకు మన ప్రభుత్వం'

రామభద్రపురం: మండలంలోని 17 సచివాలయాల పరిధిలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం రాత్రితో విజయవంతంగా ముగిసింది. ఈ నేపథ్యంలో కొట్టక్కి గ్రామంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతీ గ్రామంలో ఇంటింటికీ వెళినప్పుడు ప్రజల నుంచి విశేషమైన ఆదరణ లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. జనమంతా సీఎం జగన్ వైపే ఉన్నారని, వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీ విజయం తథ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మణనాయుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు తదితరులు పాల్గొన్నారు.



పార్టీ శ్రేణులతో కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకుంటున్న ఎమ్మెల్యే శంబంగి

మరింత చురుగ్గా పనిచేయాలి

బొబ్బిలి: వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కో– ఆర్డినేటర్లు మరింత చురుగ్గా పనిచేయాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు సూచించారు. గురువారం స్థానిక పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతులమీదుగా సోషల్ మీడియా కో–ఆర్డినేటర్లకు గుర్తింపు కార్డులు అందజేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, పార్టీ గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు మేలు

వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమం చాలా చురుగ్గా జరుగుతోంది. జై జగన్, జై వైఎస్సార్ సీపీ నినాదాలతో గ్రామాలు, పట్టణాలు, నగరాలు హోరెత్తుతున్నాయి. ప్రభుత్వం చేసిన మేలును వివరించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో గురువారం పార్టీ శ్రేణులంతా ఇంటింటికీ వెళ్లి, నాలుగున్నరేళ్లుగా జగనన్న సర్కారు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించారు. సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన పథకాల డిస్‌ప్లే బోర్డులు, పార్టీ జెండాలు ఆవిష్కరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రానికి మేలు అని, వచ్చే ఎన్నికల్లోనూ జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు.



బాడంగి: కోటిపల్లి సచివాలయంలో పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



వంగర: వీవీఆర్ పేటలో ప్రభుత్వ పథకాల బోర్డు ప్రారంభిస్తున్న ఎంపీపీ సురేష్‌ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ సుదర్శనరావు



రేగిడి: ఉనుకూరులో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ అచ్చెన్నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు జగన్మోహనరావు

పరామర్శ

రాజాం సిటీ: గుండెపోటుతో మృతి చెందిన ఉపాధ్యాయుడు రంప సుధాకర్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు పరామర్శించారు. గురువారం స్థానిక పట్టణంలోని ఆయన నివాసానికి చేరుకుని, ఉపాధ్యాయుడి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.